ప్రభాతన్న. పువ్వాయమ్మ "చెట్టు ఘనమైన చెట్టేబాబా! కాని నేనూ నా కోడలూకూడా, ఏమనిచెప్పను, నీతికి చెడిపోనాం!" అంటూ కంట తడిపెటుకుంది.

.... .... .... .... ....

## అస్సలైన కొల్లేటి చేప

గుళ్ళమీది మహర్షుల బొమ్మల్లా, ఎల్లావున్నవల్లా, మెళ్లైనా ఇటూ అటూ త్రిప్పకుండా, బారులుతీరి ప్రహారీగోడమీద రాంబందులు వందలాది కూర్చొని వున్నాయి. ఏక దృష్టులు, చుట్టపురాక నాడెక్కడా కానరాదేమీ అన్నమాదిరి వాసో వృక్షాల్ని నిశ్శబ్దంగా వుండి పోనాయి. కృష్ణగద్దలు గంధర్వ లోకంలోకో ఇంకా పైకో మాయమై వుండాలి అని అనుకొనేటంత పినీలంగా అంత ఒంట్రెత్తుగా ఆకాశం కనిపిస్తూవుంది.

ఆ గోడలమధ్యది, ఆ చెట్లచాటుది, ఆ ఆకాశం క్రిందిది ఏమిటని మీరూహిస్తున్నారో? ఏమిటని భావిస్తున్నారో? పాతకులు! చేపలబజారు! తోయజాక్షులు తోక బుట్టలుచ్చుకు తొందఱ తొందఱగా ఆ వంకకు పోతూ పైని వివరించిన సూచల్ని కనిపెట్టి, యింకా రాలేనట్టుందిసరుకు. ఇంకా రాలేనట్టుంది సరుకు, అని తమ వొంటిమీది సరుకులు సవరించుకోవడంతో కొంత కాలక్షేపం పరిసరాన్ని గావించుకొంటూ వున్నారు.

అంతలో—ఆ ప్రహారీగోడలమధ్యను తభీమని గంప కుదేసిన చప్పుడైంది. గంప చప్పుడుతోపాటు గంగాలమ్మ చతికిల

బడ్డ చప్పుడు నిలింపులక్కూడా వినిపించింది. ఇటున్న రాంబందులు, మరమీదమళ్ళినట్టు అటు తిరిగాయి. ఎక్కడున్న కాకులు కమ్ముకొన్నాయి. మిక్కిలి ఎత్తుననున్న గృధ్రరాజుకూడా ఒక్కక్షణికంలో నేలబారున గంగాలమ్మ యెదురొమ్మును తన గోట గ్రుచ్చినంత పనిచేసింది. ఇక మనుష్యుల మాట చెప్పేదేముంది? ఎక్కడి మనుష్యులక్కడే గుంపులు గుంపులుగా గూడిపోయి—ఈడ కాదు అడ, అడ కాదు ఈడ—అని గద్దల మధ్య రాంబందులమధ్య కాకులమధ్య రవ్వరట్టిపాలై పోతున్నారు.

గంగాలమ్మ వాళ్ళూ గరపొడిచేస్తూ వుంది. "ఏండీగోల! ఏ పొద్దూలేదు, ఇంత గగ్గోలు? ఏంటీ గల్లంతు?" అంటూ తన గంపలోని చేపల్నన్నింటినీ కదలేస్తూవుంది. కదలేస్తూ అనుకుంటూవుంది.—"జీవనంతో వున్న అస్సలైన కొల్లేటిసేపని చూశాను స్టేషన్‌కాడ—ఏమైందో యిప్పుడు గంపలో కానరాదేంల్లా! సూడు! సూడు!" అంటూ గంప అంచట్టుకు గుంజేస్తూవుంది. అడుగుతూవుంది. ఎఱ్ఱ తలపాగాతోనూ నీలి చొక్కాతోను యేర్పాటుగా అగపిస్తూ "నా కూలిడబ్బు లివ్వు గంగాలమ్మా!" అని అడుగుతూవున్న కూలీకేసి ఆసాశ చూపులు చూస్తూవుంది. ఆ కూలీ తనకేం తెలియదన్నట్టు సేపకో జీవనంవుంటుందా అన్నట్టు, ఉత్తిచూపులు చూస్తూవున్నాడు.

"సూడొరే, రంగన్న తమ్ముడూ!"—రైలుకూలీపేరు రంగన్నలేండి.—"రైలుకిందడి సావలేదు గందా ఆ ముండ?—ముండ అంటే గంగాలమ్మ నెలుక్కుంటూవున్న జీవనంగల సేపలేండి—"నీవు దారిలో జారిడవలేదు గందా ఆ లంజని?"—

లంజఅంటే గంగాలమ్మను తబ్బిబ్బు పెడుతూన్న జీవనంగల నేపలేండి—అని నామంగా అనుకొంది. అందుకూ రంగన్న "నేపల్లో లింగ భేదముంటుందా?" అన్నట్టు ఉత్తిచూపుతే చూస్తున్నాడు. "కాకిగాడికో మట్టగిడస పిడకట నక్కబెట్టాను. రాంబందుగాడికి రెండు బొమ్మిడాయిలు పంట్లం జేబులో కుక్కబెట్టాను. కృష్ణగద్దగాడికి గుప్పెడు జెల్లల్ని అప్పనంగా కొల్ల బెట్టాను. నీకు దీన్ని నా కన్నీటిధారతో ధారోశాను." అని తన కళ్ళమ్మట గిరగిరా నీరు తిరిగేటంత పర్యంతం రానిచ్చి వెంటనే గుడ్లెఱ్ఱచేసుకు వాన కాళ్ళ నడాన్ని చుట్టేసుకుపోయే పిడుగు మెఱుంలా మెఱిసి పోసాగింది గంగాలమ్మ! బేరగాండ్రు బేర కత్తెలు అందరూకూడా "ఎన్నడూలేని వెఱ్ఱి యిదేం వెఱ్ఱి? గంగాలమ్మకీవేళ యిలా యెత్తిపోతున్నాయేం గంగవెర్రులు?" అని కొత్తగా వచ్చినవారు నీటికూరవంక వూ తేరిపారి చూస్తూ వున్నారు, "అప్సలైన కొల్లేటి నేపంటే ఎల్లాంటిదో అని దాని జీవనం అంటే ఏపాటిదో" అని ఎవరికి వారు ప్రశ్నించుకొంటూ వున్నారు. వాళ్ళవంక రెప్పల్నిండా చూస్తూ గంగాలమ్మ "రైలంటే రాకసి మాయ అనుకోండి. ఎవడి కుశీవాడు చూసు కోవడమేగాని దిక్కుమాలిన యీ పక్షి ఏమైపోతుందో అన్న జాలేలేదు ఎవడికీని" అంది.

అనేసరికి రంగన్న పోర్టర్ ఉగ్రుడై పోనాడు. "గంగాలమ్మా సూడు! నీ నేపకోసం నీ జెల్లకోసం కుంపినీవోడు ఆ రైలేశాడనా నీ వూహ? నీవు కుక్కబెట్టానన్న నేప నీవు నక్కబెట్టానన్న నేప నీవు అప్పనంగా కొల్లబెట్టానన్న నేప నీవు నీ కన్నీటి ధారోతో ధారోశానన్న నేప అరి అరి దగ్గఱ ఆశంద

కారకం ఉండిపోతాయి అనా ? కాకిగాడంటే గంటకొట్టేవాడనేనా నీ వూహ అదికిచ్చిన మట్టగిడుసని అది దగ్గఱ తీసుకోనిస్తాడా స్టేషన్ మాస్టర్ ? వెంటనే పట్టుకెళ్ళి తిన్నాగా దాన్ని ఆ మూర్తాన్నే టెలిఫోన్ గొట్టంలో పెట్టేశెయ్యాలి. అదీ రూల్సు ! తెలుసునా ! రాంబంధుగాడంటే జెండా దొర అనే నా వూహ ? అదికిచ్చిన రెండు బొమ్మిడాయిలు అలా వానితోద పక్కల్ని నిలవుండిపోనాయి అనుకొంటూ వున్నావేంటి ? వెంటనే ఇంటర్ కళాసు పెట్టిలో వున్న తెల్లావిడి సిక్కంలోకి అక్కడి కక్కడే ఎక్కిపోనాయి. కృష్ణగద్దగాడంటే ఈలడ్రైవర్ అనేగా నీ వూహ ? వాడల్లా గుప్పెడు జెల్లల్ని సంగ్రహించుకు నీచుట్టూ దిష్టితీసి ఆ వెంటనే ఇంజెన్ ఫైర్లోకి గుప్పేశాశాడు ; నీ సేవ కోసం నీ జెల్ల కోసం వొక్కడాసించి నోడు తేడు మా ఇచప్పట్టాల యిలాకాని. తెలిసిందా గంగాలమ్మా ! ” అన్నాడు.

“ అయితే దీని మాటేం సొప్పావుగావేం ? ఏమైపోయిం దంటావు ? ” అని రెట్టించి రొక్కించి అడిగింది గంగాలమ్మ. అడుగుతూ లోలో అనుమానించ సాగింది “ టెలిఫోన్లో హాల్లో ఆ జీవనాంది కాదుగందా. ఆపాళంగా వెళ్ళి నోదాచేస్తే దొరసానమ్మ వాళ్లో మెఱమెఱలాడేది అదే అయ్యేనేమో ఏమో ఇంజరం దాని మూలంగానే ముందుకూ వెనక్కూ దండం వూపిందేమో—” అని ఈలా ఊ అనుమానించుకో సాగింది. ఆమె దోలకు నోలైనట్టు రంగన్న “ వెనకెప్పుడో తట్ట సిల్లతి వప్పుడు ప్లాట్‌ఫారమ్నిండా తట్టెడు సేషలు జీవనాల్తో కొట్టు మిట్టాడుతూంటే తల్లావొకటి ఆ షొద్దు మేం కూలిముంతావాళ్ళం పంచుకున్నామాట వాస్తవం. అదే ఇప్పటికీ నాకాడ జీవించివుంది.

ఇదిగో! ఇదిగో: "అని తన రొంటిలోంచి ఓమత్స్యాన్ని పైకి తీసి "ఇదమ్మితే నీకెంత వస్తుంది సెప్పు గంగాలమ్మా! అంత ఇద్దైపోయేవే ఇదమ్మితే నీకెంతొస్తుంది సెప్పు గంగాలమ్మా!" అని అన్నాడు.

"ఏదీ?" అని గంగాలమ్మ దాన్ని అందిపుచ్చుకొని "తీస్సలమ్మనే అమ్మను దీన్ని!—చూడు సాయేబూ ఈముండని యీ లంజని—" అని జీవనంతోవున్న ఆ మత్స్యాన్ని జీవంతో వున్న ఓకసాయి సాయేబు చేతిలో వుంచింది. "నాదెం కట్టిన్నట్టు."

ఆ కసాయిసాయేబు ఆ జీవనంతోవున్న చేపతనని తాకి తన అరచేతిలో తాండవించి పోతూవుంటే తన పెరచేతిలోవున్న మొండికత్తి నేలకు జారేసి అంతమందిలోనూ కొత్త కుతూహలం కాపరిచాడు.

"కొత్తేటిది సేప హిల్లాంటిదీ హవితే
గంగాలమ్మ సూపు హెల్లాంటిదో హల్లా!"

అని అనుకొంటూ తన వాళ్ళంతా ఏదో నవజీవనం, లోకజీవనం, అశోకజీవనం, అశరీరజీవనం, ఏకైకజీవనం పాకిపోతూ వున్నట్టు పరవశించేడు.

.... .... .... .... ....

## రాములూ! ఇంకా ఇంజరంబండి రాలేదూ

"రాములూ! ఇంకా ఇంజరంబండి రాలేదూ" అనే యెలుగు ఆ నిశ్శబ్ద వాతావరణంలో యేకైక మధురమై, స్త్రీ కంఠస్వరమని